# కనెక్టింగ్ ఇండియా-బిఎస్.ఎన్.ఎల్ - ఉద్దేశ పూర్వకంగా బి.ఎస్.ఎన్.ఎల్.ను మూసివేసే కుట్రలు- ప్రభుత్వం పాత్ర



Ch. చంద్రశేఖరరావు, M.A., (Litt.),
సర్కిల్ కార్యదర్శి, NFTE-BSNL, AP, Vijayawada,
Cell: 94411 01999.

కనెక్టింగ్ ఇండియా నినాదముతో దేశ ప్రజలందరిని కలిపే ప్రభుత్వ రంగ సంస్థగా భారత్ సంచార నిగమ్ లిమిటెడ్ ను ది: 01-10-2000న అప్పటి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయుట జరిగినది. భారత ప్రభుత్వ లక్ష్యాలు అయిన దూర సంచార్ సేవలను అందించుటకు బి.ఎస్.ఎన్.ఎల్. ను ఏర్పాటు చేయుట జరిగినది అని అప్పుడు ప్రభుత్వం ప్రకటించిటం జరిగినది. నూతన టెలికాం పాలసీ 1999 ప్రకారం దూరసంచార్ సేవలు దేశ ప్రజలకు ప్రపంచ ప్రమాణాలతో అతి తక్కువ ధరతో ప్రజలకు చేరువయ్యేటట్లు చెయ్యడం అవసరమైన పరిస్థితి. ఈ పరిస్థితులన్నింటిని ప్రభుత్వం తన అంతట తానుగా నిర్వహించలేని క్రమమంలో ప్రజలకు దూరసంచార సేవలు వేగంగా అందుబాటులోకి తెచ్చే సంస్థ అవసరమని భావించి బి.ఎస్.ఎన్.ఎల్. ను ఏర్పాటు చేయుట జరిగినది. అప్పటి వరకు డిపార్టుమెంట్ ఆఫ్ టెలికాంగా ఉన్న భాతర ప్రభుత్వ విభాగమును బి.ఎస్.ఎన్.ఎల్. గా రూపాంతరం చేయుట జరిగినది. ఈ విధమైన ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ డిపార్టుమెంట్ ఆఫ్ టెలికాంలో పనిచేయుచున్న 3.1 లక్షల మంది టెలికాం ఉద్యోగులు సెప్టెంబర్ 2000 లో సమ్మెలోనికి వెళ్ళుట జరిగినది. అప్పుడు సమ్మెకు సారధ్యం వహించిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ యూనియన్‌కు నాయకత్వం వహించిన సెక్రటరీ జనరల్ కామ్రేడ్. ఓం ప్రకాష్ గుప్తా గారు అప్పటి బిజెపి ప్రభుత్వంతో టెలికాం డిపార్టుమెంట్ కార్పోరేటీకరణ జరుపుట వలన ఉత్పన్నమైన సమస్యలు భవిష్యత్తులో జరగబోవు పరిణామములు అన్నియు లోతైన అధ్యాయనంతో ప్రభుత్వం ముందు ఉంచుట జరిగినది. అప్పుడు కేంద్ర ప్రభుత్వం 6 గురు మంత్రులు లతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయగా ఆ కమిటీ ఈ క్రింది నిర్ణయములు చేసి కేంద్ర కేబినెట్ తో ఆమోదింప చేయుట జరిగినది. 1) ఉద్యోగ భద్రత 2) కార్పోరేటీకరణ తరువాత ఐడిఎ స్కేల్స్ పై ప్రభుత్వ మరియు కార్పోరేషన్‌లో పనిచేసిన సర్వీసును లెక్కించి మొత్తం సర్వీసుకు ప్రభుత్వ మే కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా నుంచి పెన్షన్ రూల్ 37ఎ గా మార్పు చేసి రాజ్యాంగం లోని అధికరణ 309 ప్రకారం బి.ఎస్.ఎన్.ఎల్. లోని ఉద్యోగులందరికి ప్రభుత్వమే పెన్షన్ చెల్లించును. 3) ప్రతిపాదన కార్పోరేషన్ ఆర్థికంగా పరిపుష్టిగా ఉ ంచుటం. పై 3 హామీలను వ్రాత పూర్వకంగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘ నాయకులకు ఇచ్చుటయే గాక దానిని కేంద్రమంత్రి మండలి ఆమోదించుట జరిగినది. అంతేగాక గ్రామీణ ప్రాంతాలలో సర్వీసు ఇచ్చుటకు ఏ ప్రైవేటు కంపెనీలు ముందుకురావు. కావున గ్రామీణ ప్రాంతములలో ప్రభుత్వం తరుపున ప్రజలకు సేవలు అందిచేది బి.ఎస్.ఎన్.ఎల్. లే గనుక లాభ సాటిగా లేని గ్రామీణ ప్రాంతంలో పెట్టిన పెట్టుబడిని ప్రభుత్వం బి.ఎస్.ఎన్.ఎల్. కు వాపసు చేయును అని హామీ ఇచ్చుట జరిగినది.

ఈ విధంగా ఏర్పడిన ప్రభుత్వరంగ సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్. తో అన్ని ప్రభుత్వ సంస్థలకు గల సంబంధములు దూరమై పోయినవి. తత్ఫలితంగా అన్ని రకములైన టాక్సులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బి.ఎస్.ఎన్.ఎల్. చెల్లించవలసిన పరిస్థితులు ఏర్పడినవి. భారతదేశంలో 70%కి పైగా మార్కెట్ వాటా కలిగిన బి.ఎస్.ఎన్.ఎల్. లాండ్ మరియు బ్రాడ్‌బాండ్ రంగంలో ప్రపంచములో 6వ అతిపెద్ద సర్వీసు ప్రొవైడర్‌గా గుర్తింపు పొందినవి. బి.ఎస్.ఎన్.ఎల్. తో సమానముగా సర్వీసు ఇవ్వగలిగిన సంస్థ దేశంలో మరియొకటి లేదు.

కానీ బి.ఎస్.ఎన్.ఎల్. ప్రజలకు సెల్యులర్ సర్వీసులు అందించుటకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. కానీ అప్పటికే అన్ని ప్రైవేట్ కంపెనీలు సెల్ సర్వీసులను లాభాలు వచ్చే పెద్ద పట్టణములు, నగరములలో తను సర్వీసులను విస్తరింప చేయుట జరిగినది. 1995 లో ప్రైవేట్ కంపెనీలకు సెల్ సర్వీసులు ఇచ్చుటకు లైసెన్సులు ఇచ్చి ప్రభుత్వరంగ సంస్థ అయిన

బి.ఎస్.ఎన్.ఎల్.పై ప్రభుత్వం వివక్షత చూపింది. తత్ఫలితంగా వినియోగదారులు విపరీతమైన దోపిడికి గురి అయినారు. ప్రైవేట్ కంపెనీలు తమ గుత్తాధిపత్యంతో నగరాలు పట్టణాలలోని క్రీమిలేయర్ కస్టమర్లను కబళించి ఉన్నారు. తదుపరి బి.ఎస్.ఎన్.ఎల్. లోని బి.ఎస్.ఎన్.ఎల్. మరియు ఆ సంస్థలో పనిచేయుచున్న కార్మికుల ఒత్తిడి మేరకు 2002 లో సెల్ సర్వీసులను ఇచ్చుటకు బి.ఎస్.ఎన్.ఎల్. కు అనుమతి ఇచ్చుట జరిగినది. 7సం॥ ఆలస్యంగా బి.ఎస్.ఎన్.ఎల్. మొబైల్ రంగం లోకి అడుగుపెట్టి అగ్రస్థానాన్ని ఆక్రమించింది. అంతేకాకుండా ప్రైవేట్ కంపెనీలు వినియోగదారులను చేసే దోపిడిని నిలువరించ గలిగినది. అనగా అప్పటివరకూ అవుట్ గోయింగ్ కాల్ రూ. 26/–లు ఇన్‌కమింగ్ కాల్ రూ. 18/–లు ఉన్న మొబైల్ బి.ఎస్.ఎన్.ఎల్. రంగములలో ప్రవేశించిన తరువాత మాత్రమే అవుట్‌గోయింగ్ కాల్ రూపాయి ఇన్‌కమింగ్ కాల్ పది పైసలుగా మార్పు చెంది మొబైల్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొని వచ్చుటకు బి.ఎస్.ఎన్.ఎల్. సింహ భాగాన ఉన్నది. 2003–2004 సం॥ వరకు దాదాపు 2 లక్షల మంది ఉద్యోగులతో 10 వేల కోట్ల లాభాలను ఆర్జించింది. 40 వేల కోట్ల బ్యాంకులు నిల్వలు ఉన్నాయి. ఒక లక్ష నాలుగువేల కోట్ల రూపాయల విలువ గల స్థిరాస్తులను కలిగి ఉన్నది. కాని ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ సెక్టార్లకు లాభాలు చేకూర్చి వినాసకర విధానాలతో ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ క్రమేపి నష్టాల్లోకి వెళ్ళుట జరిగినది. ఎన్‌డిఎ ప్రభుత్వ కాలంలో 2జి స్పెక్ట్రమ్ కు టెండర్స్ పిలవడం జరిగినది. ఆ టెండర్స్‌లో కాంట్రాక్ట్ దక్కిన ప్రైవేట్ కంపెనీలు లైసెన్స్ ఫీజులు చెల్లించగా పోగా ప్రభుత్వం విధించిన జరిమానాలను మొత్తాలను కూడా చెల్లించలేదు. అప్పుడు కమ్యూనికేషన్ మంత్రిగా ఉన్న శ్రీ జగ్‌మోహన్ ఆ ప్రైవేట్ కంపెనీలకు లభించిన కాంట్రాక్ట్‌ను రద్దు చెయ్యాలని భావించగా అప్పుడు బిజెపిలో మంత్రిగా ఉన్న శ్రీ ప్రమోద్ మహాజన్ మొత్తం వ్యవహారాన్ని నడిపి కమ్యూనికేషన్ మంత్రిగా ఉన్న జగ్ మోహన్‌ను మార్పించివేసి కాంట్రాక్ట్ చెల్లించవలసిన మొత్తాన్ని రద్దుచేయించుట జరిగినది. ఇందుమూలంగా ప్రభుత్వానికి 43 వేల కోట్లు నష్టం వాటిల్లినది. అయినప్పటికి బిఎస్ఎన్ఎల్ కర్తవ్య నిర్వహణలో ముందుకు సాగుతూ వినియోగ దారులకు మేలైన సర్వీసు అందించుచూ ముందుకు సాగుచున్నది కాని ప్రభుత్వం మాత్రం నానాటికి బిఎస్ఎన్ఎల్ పై వివక్షత చూపుతూ కార్పోరేట్ సెక్టర్లకు, ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా దివాలాకోరు విధానాన్ని అవలంబించుచున్నది. దానిలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో సేవలు అందించుచున్నందుకు గాను నష్టపరిహారముగా చెల్లించే మొత్తాన్ని 2011 నుండి నిలిపివేయడం జరిగినది. బిఎస్ఎన్ఎల్‌కు ఉన్న 65 వేల టవర్లను ఉపయోగించుకున్నందుకు గాను ప్రైవేట్ కంపెనీలు బిఎస్ఎన్ఎల్ కు చెల్లించాల్సిన పరిహారం సైతం ఆపివేయడం జరిగినది. 3జి స్పెక్ట్రమ్ వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు బిఎస్ఎన్ఎల్‌కు అర్హత కల్పించలేదు. ప్రభుత్వ కంపెనీ అయిన కారణంగా 3జి సర్వీసెస్ బిఎస్ఎన్ఎల్‌కు ఉచితంగా ఇవ్వబడును అనే భావన అందరికి కల్పించింది. తదనంతరం బిఎస్ఎన్ఎల్ నుండి 18,500 కోట్లు బలవంతంగా ముక్కు పిండి వసూలు చేసినారు. ప్రైవేట్ ఆపరేటర్లు మాత్రం 5,000–10,000 మాత్రమే చెల్లించుట జరిగినది. అంతేకాకుండా 45 మిలియన్ల జిఎస్ఎం ఎక్యూప్‌మెంట్ కొనకుండా ప్రభుత్వం అడ్డుపడుట జరిగినది. ప్రైవేట్ ఆపిరేటర్ల మాత్రమే విదేశాల నుండి కోట్లు పెట్టుబడితో ఎక్యూప్‌మెంట్ ను దిగుమతి చేసుకొనుటకు అనుమతి ఇవ్వడం జరిగినది. ఎక్యూప్‌మెంట్ కోసం బిఎస్ఎన్ఎల్ లోని ఉద్యోగులందరూ సమ్మెలోనికి దిగగా 50% ఎక్యూప్‌మెంట్ కొనుటకు ఎంప్లాయీస్ ఒత్తిడివల్ల అనుమతించుట జరిగినది. అంతేగాక బిఎస్ఎన్ఎల్ వద్ద వర్కింగ్ కేపిటల్ ఉన్న నిర్వహణ పెట్టుబడిని తిరిగి ఇచ్చివెయ్యాలని 14% వడ్డీతో సహా 40 వేల కోట్ల రూపాయలు బిఎస్ఎన్ఎల్ సొమ్మును బలవంతంగా ప్రభుత్వం లాగివేసుకొనుట జరిగినది. తత్ఫలితంగా బిఎస్ఎన్ఎల్ క్రమేణ నష్టములలోకి వెళ్ళిపోవుట జరిగినది. 2007 నుండి 2012 వరకు 7 ఏళ్ళపాటు మొబైల్ సర్వీసు రంగంలో విస్తరించడానికి అవసరమైన ఎక్యూప్‌మెంట్‌ను కొనడానికి ప్రభుత్వం అనేక అభ్యంతరాల పేరుతో ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం కారణంగా బిఎస్ఎన్ఎల్‌కు నష్టములు సంభవించినవి కాని కార్మికులు చెల్లించుచున్న జీతాలు గాని, కార్మికుల గాని అందుకు కారణం కాదు. 2 లక్షల సిమ్‌లను బి.యస్.యన్.యల్.వి కాకుండా జియో సిమ్‌లను రైల్వేస్‌కు ప్రభుత్వము ఇచ్చుట జరిగినది. కాని 2013 నుండి బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంట్ మరియు కార్మికులు కలిసి సమిష్టిగా కృషిచేసి “కస్టమర్ డిలైట్ ఇయర్”, “స్మైల్ విత్ సర్వీసు” మొదలైన సర్వీసులు ద్వార కస్టమర్లకు దగ్గర అయ్యి నిర్వహణ లాభాల దిశగా బిఎస్ఎన్ఎల్ చేరుకున్నది 2014–15లో 672 కోట్లు, 2015–16లో 3,855 కోట్లు, 2016–17లో 1,684 కోట్లు నిర్వహణ లాభం గడించుట జరిగినది. 2014–15లో 4,859 కోట్లు నికర నష్టం ఉండగా 2015–16లో 3,235 కోట్లకు తగ్గుట జరిగినది. బిఎస్ఎన్ఎల్ లో నిర్వహణ ఖర్చులు

తగ్గుట జరిగినది. 2017లో మొబైల్ రంగంలో ఎయిర్‌టల్ 9.13%, వోడాఫోన్ 3.83% ఐడియా 3.14% పెరుగుదల రేటును సాధించగా బిఎస్ఎన్ఎల్ వీటన్నింటి కంటే ఎక్కువగా 11.5% పెరుగుదల రేటును సాధించినది. మిగతా ప్రైవేట్ టెలికాం ఆపరేటర్లు 4 జి టెక్నాలజీతో పనిచేస్తున్న బిఎస్ఎన్ఎల్ 2జి, 3జి తో క్రమంగా కోలుకుంటూ ప్రైవేట్ కంపెనీలను ఎదుర్కొనుచు ముందుకు సాగుచున్నది.

**రిలయన్స్ జియో ప్రవేశం- ప్రభుత్వ వినాశకర విధానాలు:-**

బిఎస్ఎన్ఎల్ సాపేక్ష దిశగా ముందుకు సాగుచున్న సమయంలో అనగా 2016 సెప్టెంబరులో రూ. 150,000 కోట్ల పెట్టుబడితో రిలయన్స్ జియో మొబైల్ రంగంలోనికి ప్రవేశించినది. తనకున్న అపారమైన ఆర్థికబలంతో రిలయన్స్ జియో తన సర్వీసులను ఉత్పత్తి ధరల కంటే తక్కువ ధరకే మొబైల్ సర్వీసులను అందచేయడం ప్రారంభించినది. టెలికాం మార్కెట్‌ను తన ఆధీనంలోనికి తెచ్చుకునేందుకు పోటీదారులను టెలికాం రంగం నుండి తుడిచి పెట్టెయ్యాలని భావించింది. ఒకసారి తన లక్ష్యాన్ని చేరుకున్నాక జియో అసలు రూపం బయటపడుతుంది. అప్పుడు కాల్, డేటా చార్జీలను విపరీతంగా పెంచుతూ ప్రజలను కొల్లగొట్టడం ప్రారంభించును. ఈ క్రమంలో ప్రభుత్వ ఆధీనంలో గల బిఎస్ఎన్ఎల్ కూడ నష్టాల బారినపడుతుంది. విచారించదగిన విషయం ఏమనగా 2016 సెప్టెంబర్ 6న రిలయన్స్ జియో తన సర్వీసులను ప్రారంభించేటప్పుడు అన్ని ప్రధాన పత్రికలలోను ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన ముఖిటి హస్తాలతో రిలయన్స్ జియో సేవలను ఉపయోగించుకోమని దేశప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ కనిపించారు. ఇంతకంటే దుర్మార్గమైన చర్య మరియొకటి ఉండదు అని భావించాలి. ఎందుకనగా ప్రభుత్వరంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ ను అణగత్రొక్కి పరిపరి విధాల దానిని నష్టపరుస్తూ రిలయన్స్ జియోను ముందుకు తీసుకొని వెళ్ళాలని ఒక దేశ ప్రధాని భావించడం దీనికి అడ్డువచ్చిన అధికారులను సహితం తొలగించడం కొరకు ప్రధానమంత్రి కార్యాలయం వెనుకాడుటలేదు. డాట్ సెక్రటరీ శ్రీ జె.వి.ఎస్.దీపక్ తొలగింపే దీనికి నిలువెత్తు ఉదాహరణ. ప్రభుత్వ సపోర్టుతో రిలయన్స్‌జియో వినాశకర ధరల విధానం (ప్రిడేటరీ ప్రైసింగ్) అవలంబించు చున్నది. తత్ఫలితంగా మార్కెట్‌లోని టెలికాం కంపెనీలు అన్నియూ నష్టాల ఊబిలో కూరుకు పోవుచున్నవి. అనగా ఉత్పత్తి ధరకంటే తగ్గించి అమ్మడం తద్వారా మార్కెట్‌ను కొల్లగొట్టడం అయినను టిఆర్ఎఐ లాంటి ప్రభుత్వ నియంత్రణ సంస్థలు ప్రేక్షక పాత్రకు పరిమితం కావడం ప్రభుత్వ వినాశకర విధానాలకు నిదర్శనం. దీనికి ప్రభుత్వం చెపుతున్న సమాధానం 30% వినియోగదారులు వచ్చేవరకు తక్కువ ధరల విధానం కొనసాగించవచ్చును అనేది ప్రభుత్వ వాదన. ఇప్పటికే రిలయన్స్ జియోకు 23% వినయోగదారులు చేరి వున్నారు. ఇది తప్పుడు విధానం. ఏ కంపెనీ అయిన ఒక నిర్ధిష్ఠ కాలపరిమితి వరకూ తగ్గింపు ధరల విధానం ఉండాలే కాని వినాశకర ధరల విధానం ఉండకూడదు. అది దేశానికి మంచిదికాదు అని డిశ్యాట్ (డిస్ప్యూట్స్ సెటిల్‌మెంట్ అధారిటీ ఆఫ్ ఇండియా) కూడా తీర్పు ఇచ్చుట జరిగినది. అయిననూ ప్రభుత్వం నకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ఈ రిలయన్స్ వినాశక ధరలు విధానము వన బిఎస్ఎన్ఎల్ కంపెనీకి 40% ఆదాయం తగ్గి అనేకమైన ఒడిదుడుకులను ఎదుర్కొనుచున్నది. రిలయన్స్‌జియోకు డేటా తప్ప వాయిస్ కాల్స్ సర్వీసు ఇచ్చే లైసెన్స్/ అధికారం లేదు. కానీ జియో దొడ్డి దారిని అక్రమమైన పద్ధతిలో వాయిస్ కాల్స్‌ను కూడ అమ్ముకొనుచున్నది.

బిఎస్ఎన్ఎల్ ప్రారంభసమయంలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ద్వార కేంద్ర కేబినెట్ బిఎస్ఎన్ఎల్ కు ఆర్థిక వెసలుబాటు కల్పించగలము అని ఇచ్చిన హామీని నిలబెట్టుకొనుట లేదు. ముఖ్యంగా మోడీ ప్రభుత్వం రిలయన్స్ జియోకి పోటీగా ఉన్న బిఎస్ఎన్ఎల్‌ను ఏ విధంగా మూసివేయవలయును అని నీతి అయోగ్, టిఆర్ఎఐ, డాటల ద్వారా ప్రయత్నాలు చేయుచున్నది. కానీ బిఎస్ఎన్ఎల్ లోని యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ సంఘటితంగా పోరాట పఠిమతో ఉండుట వలన బిఎస్ఎన్ఎల్ ముందుకు సాగుచున్నది. బిఎస్ఎన్ఎల్ అభివృద్ధి మరియు ఆదాయ మార్గాల అన్వేషణలను, స్కీములను డాట్ అనుమతించుట లేదు. బిఎస్ఎన్ఎల్ ఆర్థికంగా నిలదొక్కుకోలేక మూసివేయబడే దశకు చేరుకుంటున్నది అనే సిగ్నల్స్‌ను దేశ ప్రజానీకానికి పంపటానికి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేయుచున్నది. బి.యస్.యన్.యల్.కు కృత్రిమ ఆర్థిక కొరత కల్పించడం, బి.యస్.యన్.యల్.లో పని చేయుచున్న కార్మికుల జీతాలను కారణంగా చూపెట్టడం తద్వారా ప్రజలకు బి.యస్.యన్.యల్. మూసివేసే దశకు చేరుకున్నదని అనే భావన కల్పించడం ప్రభుత్వం వద్ద దాగియున్న ఎజెండా కనిపించు చున్నది.

బి.యస్.యన్.యల్.కు 4జి స్పెక్ట్రమ్ కేటాయించవలయునని గత 3 సం॥లుగా డిమాండ్ చేయుచున్నాను. అనేక పర్యాయములు మంత్రిగారు హామీ యిచ్చిననూ పార్లమెంటులో సైతం వాగ్దానం చేసినను ఇప్పటి వరకూ అది కార్యరూపం దాల్చలేదు. ఫలితంగా బి.యస్.యన్.యల్. అనూహ్యంగా నష్టపోవుచున్నది.

ప్రైవేటు కంపెనీలు 5జి దిశగా ముందుకు సాగుచున్నను బిఎస్ఎన్ఎల్ కు కనీసం 4జి ఎలాట్‌మెంట్ చేసి కస్టమర్ బేస్ పెంచుకొని వినియోగదారులకు మేలైన సర్వీసులు అందించి అభివృద్ధి దిశగా బిఎస్ఎన్ఎల్ ముందకు సాగుటకు ప్రభుత్వం అనేకమైన ఆటంకములు కలిగించుచున్నది. 4జి స్పెక్ట్రమ్ ఖరీదు 13,885 కోట్లలో 6652 కోట్లను బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వ ఈక్విటీగా చూపించాలని, మిగతాది వాయిదాలుగా చెల్లిస్తామని బిఎస్ఎన్ఎల్ చేసిన ప్రతిపాదనను పరిశీలిస్తామని ఫిబ్రవరిలో తెలియజేసిననూ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. వెంటనే ప్రభుత్వరంగ సంస్థకు బిఎస్ఎన్ఎల్ కు 4జి స్పెక్ట్రమ్ కేటాయించవలసిన అవసరం ప్రజా అవసరాల దృష్ట్యా ఎంతైనా ఉన్నది. బిఎస్ఎన్ఎల్ నుండి పెన్షన్ కంట్రిబ్యూషన్ రూపంలో సం॥నకు 2200 కోట్లు అధికంగా వసూలు చేసిన సొమ్ము 2007 నుండి బిఎస్ఎన్ఎల్ కు వాపస్ చెయ్యవలసి వున్నది. ఫిబ్రవరి 2018న మంత్రిగారు హామీ ఇచ్చినను ఇప్పటివరకు తిరిగి చెల్లించలేదు. బిఎస్ఎన్ఎల్‌లో ఉన్న 1,04,000 కోట్ల విలువైన ఖాళీ స్థలములను మరియు భవనములను కమర్షియల్‌గా అభివృద్ధి చేసి బి.యస్.యన్.యల్. తద్వారా వచ్చిన ఆదాయంతో బిఎస్ఎన్ఎల్‌ను అభివృద్ధి పదంలో నడిపించుటకు 2017 లో ప్రతిపాదన చేయగా ఇప్పటివరకు దానిని అనుమతించలేదు. ఈ విధంగా చేసిననూ సంవత్సరమునకు 10,000 కోట్ల ఆదాయం వచ్చును. ప్రభుత్వం ప్రముఖ పత్రికల ద్వారా బిఎస్ఎన్ఎల్‌లో పనిచేయుచున్న ఉద్యోగుల సంఖ్య అధికముగా ఉన్నందున ఆదాయంలో అధికభాగం అనగా 66% వారి జీత భత్యములకే పోవుచున్నది. కావున నష్టములు వచ్చుచున్నవి అని తప్పుడు ప్రచారం చేయుచున్నది. ఇది ఎంతమాత్రము నిజంకాదు. 2004లో 3.1 లక్షల మంది ఉండగా అప్పుడు 10,000 కోట్లు లాభం వచ్చినది. కానీ ఇప్పుడు 1.72 లక్షల మంది ఉన్న బిఎస్ఎన్ఎల్ కు కార్మికుల కారణంగా నష్టము ఎందుకు వచ్చుచున్నది అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కనుక నష్టములకు కారణం ప్రభుత్వ విధానాలే కాని కార్మిక వేతనాలు కాదు అనేది సుస్పష్టం. కార్మికుల సంఖ్యను తగ్గించుటకు వాలెంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రభుత్వం తెలియజేయుచున్నది. కాని ఇది సరియైన విధానం కాదు ఎందుకనగా 2000 సం॥లో కార్పోరేటీకరణ సమయం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే రిటైర్‌మెంట్ అనగా 60 పూర్తి అయిన తరువాత వచ్చే సూపర్‌యాన్యేషన్ రిటైర్‌మెంట్ మాత్రమే బిఎస్ఎన్ఎల్ మాత్రమే వర్తించును అనేది కేంద్ర మంత్రి మండలి నిర్ణయం. బిఎస్ఎన్ఎల్ లో గల భూములు అమ్మి లేక లీజుకు ఇచ్చి తద్వారా వచ్చిన సొమ్ముతో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులను యింటికి పంపించి వేయాలి అనే దుర్మార్గపు ఆలోచన, తన వేళ్ళతో తన కంటినే పొడుచుకోవాలనే ప్రభుత్వ చర్యను కార్మిక వర్గం ఎప్పటికి సహించదు అని గ్రహించవలసి ఉన్నది. బిఎస్ఎన్ఎల్ లో 54 వేల మంది అధికముగా ఉన్నారు అని భావించినచో వెంటనే డాట్‌కు పంపివేయవలయునని కార్మికులు డిమాండ్ చేయుట జరుగుచున్నది. ఎందుకనగా టెలికాం డిపార్టుమెంటు నుండి బలవంతంగా బిఎస్ఎన్ఎల్ కు ఆప్షన్స్ ద్వారా పంపించుట జరిగినది. కానీ కార్మికులెవరూ ఇచ్ఛికముగా బిఎస్ఎన్ఎల్ కు రాలేదు. కావున పై పరిస్థితులన్నింటిని గమనంలోనికి తీసుకొని 2000వ సం॥లో ఇదే బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని బిఎస్ఎన్ఎల్ కు ఆర్థిక వెసులుబాటు కల్పించి తద్వారా ప్రజలకు ప్రభుత్వం ద్వార దూరసంచార్ సేవలు అందుబాటులో ఉంచవలసిన అవసరం ఎంతైన ఉన్నది. ప్రజావసరాల దృష్ట్యా బిఎస్ఎన్ఎల్ ను ఇంకా కొన్ని దశాబ్ధాల పాటు కొనసాగించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది అని గమనించవలయును.